అమరవీరులస్తూపం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు అరుణ, కళ, పార్టీ అధ్యక్షులు ఆగయ్య, చక్రపాణి

ముస్తాబాద్: అరమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్లలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న తంగళ్లపల్లి ఎంపీపీ మానస, మండల నాయకులు

అమరవీరులకు ఘన నివాళి

జిల్లా కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జూన్ 3 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సిరిసిల్ల పట్టణంలో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పార్టీ జిల్లా, పట్టణ శాఖల అధ్యక్షులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి ఆధ్వర్యంలో పాతబస్టాండ్ వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, పార్టీ జెండాను జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఎగురవేశారు. అనంతరం ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్లు జిందం కళ, రామతీర్థపు మాధవి, టీఎస్‌టీపీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, ఎంపీపీ మానస, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళులు

సిరిసిల్ల రూరల్, జూన్ 3: సిరిసిల్లలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ముగింపు కార్యక్రమానికి తంగళ్లపల్లి మండల నాయకులు తరలివెళ్లారు. అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ అంజయ్య, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, జీల కిషన్‌యాదవ్, వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నేతలు పడిగెల రాజు, పూసపల్లి సరస్వతి, కోడం సంధ్యారాణి, మోర నిర్మల, సద్ద రోజా, కందుకూరి రామాగౌడ్, మాట్ల మధు, బండి జగన్, సిలువేరి చిరంజీవి, అమర్‌రావు, ప్రేమ్‌కుమార్, కుర్మ రాజయ్య, అబ్బాడి అనిల్‌రెడ్డి, జక్కుల నాగరాజుయాదవ్, పీ తిరుపతి ఉన్నారు.

ఊరూరా జెండా ఆవిష్కరణలు

ముస్తాబాద్, జూన్ 3: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ జెండాను పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు ఆవిష్కరించారు. అనంతరం స్వరాష్ట్ర సాధనకోసం అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు. పలు దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సిరిసిల్లలో జరిగిన వేడుకలకు పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, పార్టీ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహ్మారెడ్డి, నాయకులు ఏనుగు విజయరామారావు, భరత్, సంతోష్‌రావు, కొమ్ము బాలయ్య, చాడ శ్రీనివాస్, సంతోష్ గౌడ్, కట్ట బాపురావు, యాదిమల్లేశ్‌యావ్, మనోహర్, చెవుల మల్లేశ్‌యాదవ్, నందు, బాల్స్‌నర్స, నల్ల నర్సయ్య, దమ్మ రవీందర్ రెడ్డి, గాండ్ల సుమతి, దబ్బెడ రేణుక, కుర్ర సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న చక్రపాణి, నాయకులు

సామాజిక సేవలో పోలీసులు

- మారుమూల పల్లెల్లో ఉచిత మెగా వైద్యశిబిరం
- 60మంది సిబ్బందితో 800మందికి వైద్య పరీక్షలు
- శిబిరం సూపర్ సక్సెస్.. సంబురబడ్డ గిరిజనం

వీర్నపల్లిలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

వీర్నపల్లి, జూన్ 3: గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ సేవలు మరింత చేరువ కావడానికి జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లా కేంద్రానికి దూరంగా ఉండే పల్లెలకు వైద్య సాయం అందించడానికి ముందడుగు వేశారు. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు సామాజికసేవలో పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఎస్పీ అఖిల్‌మహాజన్ చొరవతో మండల కేంద్రంలో 60మంది వైద్య సిబ్బందితో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 800మందికి వైద్య పరీక్షలు చేయించారు. పోలీసుల సామాజిక సేవను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

సంబురబడ్డ గిరిజనం

ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన శిబిరంలో నిపుణులైన అశ్విని దవాఖాన వైద్య బృందం ప్రజలకు పరీక్షలు చేశారు. కంటి, దంత, గైనకాలజిస్ట్, న్యూరో, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, పిల్లల వైద్యులు, ఊపిరితిత్తుల వైద్యులు సుమారు 800మందికి షుగర్, బీపీ, థైరాయిడ్‌తోపాటు వివిధ రకాల పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు.

సాయం చేస్తూ.. పరిశీలిస్తూ

శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానం కోలాహలంగా మారింది. శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద జనాలు తోసుకురావడంతో ఎస్పీ అఖిల్‌మహాజన్ స్వయంగా పరిస్థితిని పరిశీలించారు. ప్రజలను క్యూలో ఉంచేలా వలంటీర్లకు సూచనిలిస్తూనే.. వృద్ధులు, దివ్యాంగులకు పరీక్షలు చేసే కౌంటర్ల వద్దకు పంపించారు. సత్యసాయి సేవా సమితి సభ్యులు వలంటీర్లుగా వ్యవహరించారు. మండలంలోని ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఆర్ఎంపీలు, 30 మంది అశ్విని దవాఖాన సిబ్బంది ప్రజలకు సేవలందించారు. ఎన్ఆర్ఐ రాధారపు సత్యం శిబిరానికి వచ్చిన జనానికి భోజన వసతి కల్పించగా, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి వడ్డించారు.

ప్రత్యేక వాహనాలు ఏర్పాటు

ఉచిత మెగా వైద్య శిబిరానికి అన్ని గ్రామాల నుంచి వచ్చే ప్రజల కోసం బస్సులు, ఆటోల సదుపాయం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి జిల్లా దవాఖానకు పంపి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేసిన అశ్విని దవాఖాన ఎండీ అభినయ్, వైద్యులు, పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌తో భరోసా

కమ్యూనిటీ పోలీసింగ్‌తో ప్రజలకు భరోసానిస్తున్నాం. పోలీస్ సేవలను ప్రజల చెంతకే చేరవేసి వారితో మమేకమయ్యేందుకు కృషి చేస్తున్నాం. 20ఏండ్ల కింద ఈ ప్రాంత ప్రజలు పోలీసుల వద్దకు రావాలంటే భయపడేవాళ్లు. ప్రస్తుతం పోలీసులు మీ వద్దకే వస్తున్నారు. ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈ ప్రాంత యువతకు ఆట వస్తువులు అందించినం. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఆరోగ్య సమస్య ఉంటే జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించే ఏర్పాటు చేస్తాం. గంజాయికి బానిసైన యువతపై కేసు నమోదు చేయకుండా, మానసిక నిపుణులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తాం. తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలి. వ్యసనాలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.

– అఖిల్ మహాజన్, ఎస్పీ (రాజన్న సిరిసిల్ల)

వీర్నపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

ఇంటింటికీ బీసీజీ వ్యాక్సినేషన్

- డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు
- బీసీజీ వ్యాక్సినేషన్‌పై శిక్షణ

కలెక్టరేట్, జూన్ 3: ఇంటింటికీ సర్వే చేసి బీసీజీ (బాసిల్ కాల్మెట్–గ్యురిన్) వ్యాక్సినేషన్ చేస్తామని, జిల్లాలోని ప్రజలు ఉచిత వ్యాక్సినేషన్‌ను వినియోగించుకోవాలని డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, పర్యవేక్షణ అధికారులు, ఆశ నోడల్‌పర్సన్స్, టీబీ నోడల్ పర్సన్స్‌కు బీసీజీ టీకా వ్యాక్సినేషన్‌పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, జిల్లాల్లోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సిన్ అందించేందుకు వీలుగా కార్యాచరణ సాగుతున్నద ని, ఈ శిక్షణ తర్వాత పీహెచ్‌సీ స్థాయిలో శిక్షణ నిర్వహిస్తామన్నారు. అనంతరం డబ్ల్యూహెచ్ కన్సల్టెంట్స్ డాక్టర్ విష్ణు, డాక్టర్ అతుల్ నజీమ్, స్టేట్ టీబీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వాక్సిన్ అర్హులను గుర్తించి, క్షయ నివారణలో వ్యాక్సిన్ విజయవంతంపై అవగాహన కల్పించారు.

పాఠశాలల తనిఖీ

ఎల్లారెడ్డిపేట, జూన్ 3: అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా సర్కారు బడుల్లో చేపట్టిన మౌలిక వసతులను ఎంపీడీవో సత్తయ్య సోమవారం పరిశీలించారు. ప్రహరీ నిర్మాణాలు, కిచెన్ షెడ్లు, టాయిలెట్ల నిర్మాణ పనులు పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ ఎంపీవో వజీర్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ ఎజెండా

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు మనోజ్

సిరిసిల్ల టౌన్, జూన్ 3: ప్రజలను మోసం చేయడమే ఏజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్ విమర్శించారు. సిరిసిల్లలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శిలాఫలకాలపై తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పేరును తొలగిస్తారేమో గానీ.. ప్రజల గుండెల్లో ఆయన స్థానం పదిలంగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా కేసీఆర్‌పై విమర్శలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకుండా కేవలం కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న దురుద్దేశంతో లక్షల ఎకరాల పంటను ఎండబెట్టిందని ఆరోపించారు. కొత్త లిక్కర్ బ్రాండ్‌లను రాష్ట్రంలోకి తేవడాన్ని పెద్ద స్కామ్‌గా ప్రజలు భావిస్తున్నారన్నారు. దోచుకోవడం మీద ఉన్న శ్రద్ధ పాలన మీద లేకపోవడం బాధాకరమన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ఉద్యమానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కత్తెర వరుణ్, మునీర్, సుషీన్‌రావు, మన్సూర్, షాద, పంగ మధు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి మృతిపై విచారణ

ఎల్లారెడ్డిపేట, జూన్ 3: మండల కేంద్రంలో బుర్క రాకేశ్–రిషిత దంపతులు కూతురు అన్విశ్రీ (4 నెలలు) టీకా వికటించి మృతి చెందినట్లు తల్లిదండ్రులు ఆరోపించినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో వైద్యులు సోమవారం విచారించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితులు, టీకా డోస్, వేసుకున్న తేదీ వివరాలను సూపర్ వైజర్ రజినీ వైద్యాధికారి స్రవంతితో కలిసి పరిశీలించారు. ఇక్కడ ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశ కార్యకర్తలు రజిత, కవిత, లత, తదితరులు ఉన్నారు.

మహిళ బలవన్మరణం

ఎల్లారెడ్డిపేట, జూన్ 3: గొల్లపల్లికి చెందిన బోదాసు లక్ష్మి(42) ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. లక్ష్మి భర్త కొంత కాలంగా బహ్రెయిన్‌లో వలస కూలీగా పని చేస్తూ భవనంపై నుంచి పడడంతో కాళ్లు, నడుము విరిగిపోయింది. ఎనిమిది నెలల క్రితం బహ్రెయిన్ నుంచి స్వగ్రామానికి రాగా, అప్పులు తెచ్చి ఆరోగ్యం బాగు చేయించేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ సరికాక, అప్పులు ఎక్కువయ్యాయి. దీంతో మనస్తాపం చెందిన లక్ష్మి, సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నది. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

ధ్రువీకరణ పత్రాలు అందించాలి

ఇల్లంతకుంట, జూన్ 3: రహీంఖాన్‌పేటలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి, ఇంటర్‌లో చేరేందుకు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 11లోగా తమ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని ప్రిన్సిపాల్ మధుకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల జాబితాను పాఠశాల నోటీస్ బోర్డుపై ఏర్పాటు చేశామన్నారు. టీసీ, స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎస్సెస్సీ వెబ్ మెమోతో ప్రవేశం పొందాలని ప్రిన్సిపాల్ సూచించారు.

కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ భరోసా

బాధిత కుటుంబానికి రూ.2లక్షల బీమా చెక్కు అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆగయ్య

గంభీరావుపేట, జూన్ 3: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో ప్రతి కార్యకర్తాకు పార్టీ అండగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన కార్యకర్త నూనె సత్యం ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందగా, బాధిత కుటుంబానికి పార్టీ బీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, కమ్మరి రాజారాం, వెంకటియాదవ్, గంధ్యాడపు రాజు, జంగంపల్లి శేఖర్‌గౌడ్, శ్రీకాంతిరెడ్డి, దుబాసి రాజు, శ్రీనివాస్, సురేందర్, రమేశ్, బిల్లా రాజు, సందీప్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All
CHANGE OF NAME
★Pakala Sathaiah S/o Narsaiah H.No. 8-89, V/o Rechapally Sarangapur mandal Jagitial Dist. My spouse Name Venkata Lakshmi (Old Name) my spouse Name changed as Pakala Venkavva W/o Sathaiah.
NTK-311490
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

చోరీ కేసులో ఒకరికి ఏడాది జైలు

గాంధీచౌక్, జూన్ 3: ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ కావేటి సృజన సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. ఈ ఏడాది ఏప్రిల్ 6న సిరిసిల్లకు చెందిన వీరబత్తిని మహేశ్, వాసాల శివకుమార్, మీసాల బాల్‌రాజు తమ ద్విచక్ర వాహనాలు చోరీకి గురైనట్లు సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూడు కేసులను పోలీసులు దర్యాప్తు చేసి వాహనాలను దొంగిలించిన బోధన్‌కు చెందిన మలావత్ తులసీరామ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో ఎస్ఐ శ్రీనివాస్‌రావు చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడికి జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

పాలిసెట్ ఫలితాల్లో సత్తా

రాజన్న సిరిసిల్ల, జూన్3 (నమస్తే తెలంగాణ): పాలిసెట్ పరీక్షలో సిరిసిల్ల పట్టణానికి చెందిన మార్గం భవాని 373మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించింది. నేత కుటుంబానికి చెందిన మార్గం వెంకటేశం వృత్తిరీత్యా కండక్టర్, తల్లి పల్లవి బీడీ కార్మికురాలు. వీరి కూతురు భవానిని పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివించారు. పాలిసెట్‌కు సిద్ధమవుతున్న పద్మశాలీ విద్యార్థులందరికీ సిరిసిల్ల పద్మశాలీ ఆఫిషియల్ ప్రొఫెషనల్(పోపా) ఆధ్వర్యంలో 45రోజుల పాటు 60మంది విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన విద్యార్థుల్లో 373 ర్యాంకుతో భవాని స్టేట్ ర్యాంకు సాధించగా, 26మంది విద్యార్థులు 5వేల లోపు ర్యాంకులు సాధించినట్లు ఆ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నం చందర్ తెలిపారు. గాలి భాను 1,395, మామిడాల నందిని 1,960, గుండ్లపల్లి వర్ధన్ 2,616, చేర్యాల చక్రధర్ 2,963, ఒగ్గు సుశాంత్ 3,309 ర్యాంకులు సాధించారు. పదివేల లోపు 41మంది విద్యార్థులు ర్యాంకులు సాధించగా, వారిని పోపా ప్రతినిధులు సోమవారం అభినందించారు.

మార్గం భవాని

శ్రీహర్ష

మెరిసిన జిల్లా విద్యార్థులు

వేములవాడ రూరల్, జూన్ 3: పాలిసెట్ ఎంట్రెన్స్‌లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. తంగళ్లపల్లి మండలం రామ్‌నగర్‌కు చెందిన సుద్దల హిమబిందు రాష్ట్రస్థాయిలో 159 ర్యాంక్, ఎల్లారెడ్డిపేటకు చెందిన చింత రిశ్వంత్‌కు 191ర్యాంక్, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటకు చెందిన నాగారం శ్రీహర్షకు 254 ర్యాంక్, సిరిసిల్లకు చెందిన యూ నందిని 347ర్యాంక్ సాధించారు. జిల్లాలో 1,517మంది పాలిసెట్‌కు హాజరైనట్లు జిల్లా కన్వీనర్ రాజగోపాల్ పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

రాజన్న సిరిసిల్ల, జూన్ 3 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై అకారణంగా దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ సిబ్బంది ఆందోళనకు దిగిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం రాత్రి వేములవాడ నుంచి సిరిసిల్లకు వచ్చిన పల్లె వెలుగు బస్సు డ్రైవర్ ప్రయాణికులను కొత్తబస్టాండ్ వద్ద దింపివేశాడు. డిపోలోకి బస్సును తీసుకెళుతున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని అడ్డుపెట్టాడు. అడ్డు తొలగాలని చెప్పినందుకు ఆ వ్యక్తి డ్రైవర్‌ను చితకబాది పారిపోయాడు. దీంతో డ్రైవర్లంతా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బస్సులను రోడ్డుపైనే నిలిపివేసి ఆందోళనకు దిగారు. సీఐ రఘుపతి ఘటనా స్థలికి చేరుకుని దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని సర్ధిచెప్పడంతో ఆందోళన విరమించారు. రోడ్డుపైన ఉన్న సీసీ కెమెరాల పుటేజ్ ఆధారంగా డ్రైవర్‌పై దాడిచేసిన వ్యక్తిని గుర్తించినట్లు తెలిసింది.

ఆందోళన చేస్తున్న బస్సు డ్రైవర్లతో చర్చలు జరుపుతున్న పోలీసులు

8న జాతీయ లోక్ అదాలత్

గాంధీ చౌక్, జూన్ 3: పెండింగ్ కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్ పేర్కొన్నారు. సోమవారం సిరిసిల్ల బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. కక్షిదారులతో మాట్లాడి రాజీకి ఒప్పించి ఈ నెల 8న జరిగే లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. ఇక్కడ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్యదర్శి వెంకటి, సీనియర్ న్యాయవాదులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూన్ 3: ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్–2024 అవార్డుల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ చూపిన 5నుంచి 18ఏండ్ల లోపు బాలబాలికలకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. వెబ్ సైట్ (https://awards.gov.in) ద్వారా జూలై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోరాటయోధుడు మల్లేశం

కలెక్టరేట్, జూన్ 3: కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడు సామల మల్లేశం అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి కొనియాడారు. సోమవారం సిరిసిల్లలో దివంగత సీపీఐ నాయకుడు సామల మల్లేశం సంతాప సభను సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించగా, చాడ వెంకట్‌రెడ్డి హాజరై, మాట్లాడారు. సామల మల్లేశం చేసేత పరిశ్రమ, పవర్‌లూం, బీడీ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాట ఉద్యమాలు చేశారన్నారు. ఇక్కడ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, నాయకులు గుంటి వేణు, తాండ్ర సదానందం, పంతం రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, నాయకులు నల్ల చంద్రమౌళి, కడారి రాములు, చెన్న విశ్వనాథం, మీసం లక్ష్మి ఉన్నారు.

అర్బన్ బ్యాంకు ఎన్నికల ప్రచారం

సిరిసిల్ల టౌన్, జూన్ 3: సిరిసిల్లలో సోమవారం అర్బన్ బ్యాంకు ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి 12డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు సత్తార్, తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

చందుర్తి, జూన్ 3: సనుగులలో క్రీడాకారులకు యువ నాయకుడు బొడిగే అనిల్‌గౌడ్ సోమవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఇక్కడ నేతలు నాగరాజుగౌడ్, రాజు, సతీశ్, నందు, వేణు, హైమద్, రాజశేఖర్, మల్లేశం, తిరుపతి, రాములు ఉన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న యువ నాయకుడు అనిల్‌గౌడ్

రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం

వేములవాడ టౌన్, జూన్ 3: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. కోడెలను కట్టేయడం కోసం ఉదయం నుంచే జిగ్‌జాగ్ క్యూలో గంటల తరబడి నిలబడ్డామని, కనీస వసతులు లేకపోవడంతో అవస్థలు పడ్డామని మహిళా భక్తులు వాపోయారు. ఆర్జిత సేవల ద్వారా సుమారు రూ.24లక్షల ఆదాయం సమకూరిందని, స్వామివారిని 40వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని అధికారులు చెప్పారు.

మృతదేహాన్ని అప్పగించాలని బంధువుల ధర్నా

గంభీరావుపేట, జూన్ 3: గోరంటాలకు చెందిన గొల్లపల్లి ఎల్లయ్య (65) కారు ఢీకొని ఆదివారం ఉదయం మృతిచెందాడ